



# వార్త మిర్రర్

సోమవారం,
మే 5, 2025

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-





## భూ భారతి విస్తరణ

### రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు: మంత్రి పొంగులేటి

### నేటి నుంచి 28 మండలాల్లో అమలు

హైదరాబాద్: తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూ భారతి చట్టాన్ని దశ ల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించా రు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండ లాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయ న వెల్లడించారు. ప్రజా కోణంలో తీసుకు వచ్చిన ఈ భూ భారతి చట్టంపై విస్తృత స్థా యిలో అవగాహన కల్పించడంతో పాటు ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్ర జల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటి ని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సు ల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు

(మిగతా 2వ పేజీలో)



## ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ కీలక భేటీ

ఢిల్లీ: భారత్, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ.. జాతీయ భద్రతా సలహాదారు, ఎయిర్‌చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో తాజాగా సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఇక, సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు అవుతున్నారు. ఇప్పటికే త్రివిధ దళాల అధికారులతో భేటీ అయ్యారు. ఇదిలా ఉండగా.. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ సైనిక దళాలకు ఆయుధాలను సరఫరా చేసే మ్యునిషన్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన రెండు ఆయుధ కర్మాగారాల సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కర్మాగారంతోపాటు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా ఖమరియాలో ఉన్న ఆర్డినన్స్ ఫ్యాక్టరీ సిబ్బందికి శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. జాతీయ భద్రతతోపాటు ప్రస్తుత కీలక సమయంలోని నిర్వహణ అత్యవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చంద్రపూర్ జిల్లా కర్మాగారం అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్‌లో ఉత్పత్తి లక్ష్యాలను సాధించలేకపోయామని, ఆ లోటును భర్తీ చేయడానికే దీర్ఘకాల సెలవులను తక్షణం రద్దు చేస్తున్నట్లు ఖమరియా ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు.




### నేడు రాష్ట్రానికి

## నితిన్ గడ్కరీ

### కాగజ్‌నగర్, అంబర్‌పేట వేదికలుగా వివిధ రహదారి ప్రాజెక్టులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు: కిషన్‌రెడ్డి



### ప్రముఖ యోగా గురువు బాబా

## శివానంద కన్నుమూత

128వ ఏట తుదిశ్వాస

2022లో పద్మశ్రీతో సత్కరించిన కేంద్ర ప్రభుత్వం

ప్రధాని సహా పలువురు ప్రముఖుల సంతాపం

### అగమ్యగోచరంగా 6లక్షల మంది

## విద్యార్థుల భవిష్యత్తు

### డిగ్రీ కాలేజీలకు రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకీలు

### రూ.5లక్షల విద్యాభరోసా

### కార్డుకు అతీగతీలేదు కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు ధ్వజం



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విద్యార్థుల చదువును, జీవితాలను ప్రశ్నార్థకం చేస్తున్నదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ. 800 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచడంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు. సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పిజిసెట్, లాసెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారని చెప్పారు. ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడం ప్రభుత్వ చేతగానితనమే అని విమర్శించారు. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని, కళాశాల యాజమాన్యాలు అప్పులు తెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి

(మిగతా 2వ పేజీలో)



## మావోలతో మాటల్లేవ్

### చర్చల ప్రసక్తే లేదు.. లొంగిపోవలసిందే

### అమాయకులను, గిరిజనులనుకాల్చి చంపడాన్ని సామాజిక కోణంలో చూడాలనడం పద్ధతేనా? రేవంత్, కెసిఆర్ వ్యాఖ్యలు ద్వంద్వ నీతికి నిదర్శనం: బండి సంజయ్

కరీంనగర్ రూరల్: "మావోయిస్టులతో మాటల్లేవు.. మాట్లాడుకోవడాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు.. వాళ్లు తు పాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిం దే.. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కేంద్రంలోని కొత్తపల్లిలో ఆదివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించిన అనంతరం ఆయ న విలేఖరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్‌ను ఆపాలంటూ కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. "తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కా ల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమో ర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునకలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నా యి నొక్కులు నొక్కడమేంది? ఎంతోమంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చిచంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలే దా?"అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు. 'ఆపరేషన్ కగార్ విషయంలో

(మిగతా 2వ పేజీలో)

## గాలివాన బీభత్సం

### సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలను వణికించిన వాన

### మార్కెట్ యార్డులలోకొట్టుకుపోయిన ధాన్యం

### వడగండ్ల వానతో పలు చోట్ల నేలకొరిగిన చెట్లు,

### వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



కామారెడ్డి : సిద్దిపేట, కామారెడ్డి జిల్లా ల్లో ఆదివారం భారీ వర్షాలు పడ్డాయి. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సాయంత్రం గాలి దుమారం బీభత్సం సృష్టించింది. అకాల వర్షాలతో వరితో పాటు మామిడి తోటలు, అనేక పంటలకు నష్టం వాటిల్లింది. సిద్దిపేట జిల్లా కేంద్రంతోపా టు జిల్లా వ్యాప్తంగా చాలా గ్రామాల్లో ఈదురుగాలులతో కూడి న వర్షం కురిసింది. అనేక గ్రామాల్లో చెట్లు కూలి రోడ్లపైనే పడ్డా యి. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సిద్దిపేటతో పాటు దుబ్బాక మార్కెట్ యార్డులలో ధాన్యం కొట్టుకుపోయింది. జిల్లా వ్యాప్తంగా అనేక కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దయింది. చిన్నకోడూరు, దౌల్తాబాద్‌లతో పలు మండలల్లో వడగండ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు గ్రామా ల్లో చెట్లు కూలి విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో రేకులతో కూడిన ఇంటిపై కప్పులు ఈదురు గాలుల బీభత్సానికి కొట్టుకుపోయాయి. తొ గుట మండల కేంద్రంలో ఆటోపై చెట్టు కూలింది. పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగి రోడ్లపైనే పడ్డాయి. దుద్దెడ టోల్‌గేట్‌లో పైకప్పు భాగం కూలి

(మిగతా 2వ పేజీలో)

# అసాధ్యాన్ని సాధ్యం చేసిన భగీరథుడు

సూర్యవంశపు రాజైన సగరునకు కేశిని, సుమతి అను ఇద్దరు భార్యలు. కేశినికి అసమంజసుడను ఒక కుమారుడు, సుమతికి 60 వేల మంది కుమారులు కలిగారు. భగీరథుని ముత్తాత అయిన సగర రాజు ఒకసారి అశ్వమేధ యాగం చేస్తాడు. అయితే ఆ యాగం అశ్వాన్ని ఇంద్రుడు దొంగిలించి, పాతాళంలో కపిల మహర్షి తపస్సు చేస్తున్న ప్రదేశంలో దేవత జంతువును నిర్బంధిస్తాడు. సగరుని 60,000 మంది కుమారులు పాతాళంలో నిర్బందించి ఉన్న గుర్రాన్ని కనుగొంటారు, అప్పుడు వారు తమ బొంగురు శబ్దాలతో కపిలమహర్షిని కలవరపరుస్తారు. కోపోద్రిక్తుడైన కపిలమహర్షిని సగరుని 60,000 మంది కుమారులు, ఋషి అగ్ని నేత్రాలచే బూడిదగా మారతారు.వారికి ఉత్తమగతులు లభించాలంటే దివిజ గంగను పాతాళానికి తేవలసి ఉంది. అది పొందేవరకు సగరుని కుమారుల అంత్యక్రియలను నిర్వహించే బాధ్యత తరతరాలుగా సంక్రమించింది. భగీరథుడు అయోధ్య సింహాసనాన్ని అధిరోహించిన తరువాత, తన తాతలకు ఉత్తమ గతులు ప్రాప్తించాలని, గంగా దేవిని ప్రార్థించడానికి హిమాలయాల్లో తపస్సు చేస్తాడు. భగీరథుడు దీక్షకు గంగాదేవి ప్రత్యక్షమై, స్వర్గం నుండి భూమికి దిగితే, తన దూకుడు శక్తిని నిలబెట్టుకోవడం కష్టమని, దానిని తట్టుకోవాలంటే జడలుకట్టిన జుట్టు, నీల కంఠం ఉన్న శివుడు మాత్రమే దానికి నిలబడశక్తి ఉందని, అందువలన శివుని అనుగ్రహం పొందమని గంగ భగీరథుడికి చెప్పింది.



### భగీరథ ప్రయత్నం



ఈ పురాణ కథన ఆధారంగా భగీరథ ప్రయత్నం అనే మాట వాడుకలోకి వచ్చింది. అతని కృషికి గుర్తుగా, దేవప్రయాగ వద్ద అలకనంద నదిలో కలిసే వరకు నది ప్రధాన ప్రవాహాన్ని స్థానికులు భాగీరథి అని పిలుస్తారు. పాతాళం వైపు ప్రవహిస్తున్నప్పుడు, గంగ జహ్నవి మహర్షి ఆశ్రమాన్ని ముంచెత్తింది. దేవత అహంకారాన్ని శిక్షించడానికి, ఋషి నదిని మింగేశాడు. భగీరథుని పట్టుదలతో కూడిన విన్నపంతో, ఋషి తన చెవి ద్వారా నదిని బయటకు నెట్టడానికి సమ్మతిస్తాడు. ఇది దేవతకు జాహ్నవి నది అనే పేరును తెచ్చి పెట్టింది

**సేకరణ: వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్**



## జలం ఉన్నచోటే సంస్కృతి, నాగరికతల వికాసం
## ::: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ సగర భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఉడవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గంగను భూమికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి ని స్మరించడం. పూజించడం మనందరి కర్తవ్యం అని అన్నారు. భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు జలం ఉన్నచోటే సంస్కృతి నాగరికతల వికాసం ఉంటుందని తెలిపారు



## సిపిఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యంకు ఘన స్వాగతం పలికిన సిపిఐ నాయకులు

మిర్యాలగూడ మే 4:- (వార్త మిర్రర్) : ఎమ్మెల్సిగా తొలిసారి మిర్యాలగూడకు వచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను ఆదివారం మిర్యాలగూడ సిపిఐ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి లు ఎండి సయ్యద్ జిల్లా యాదగిరి దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న దామరచర్ల మండల సహాయ కార్యదర్శి పోలపల్లి ఉదయ్, ప్రజానాట్యమండలి కన్వీనర్ వెన్నెల వెంకన్న మహిళ సమాఖ్య నాయకురాలు బంటు రాజేశ్వరి, రైతు సంఘం నాయకులు బంటు బుచ్చయ్య పాల్గొన్నారు.

## ఘనంగా లార్డ్స్ పాఠశాల వ్యవస్థాపకుడి వర్ధంతి వేడుకలు

బాలాపూర్, వార్త మిర్రర్ : లార్డ్స్ పాఠశాలల వ్యవస్థాపకుడు స్వర్గీయ బీ .బీ.ప్రభు 17వ వర్ధంతిని పాఠశాలప్రాంగణంలో నిర్వహించారు. బీ.బీ .ప్రభు సార్ 2009 మే నాలుగవ తేదీన ప్రమాదవశాత్తు మరణించడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప, ప్రభు సార్ చిత్రపటానికి పూలమాలవేసి తన సంతాపాన్ని తెలియజేశారు .ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభు సార్ ఉన్నతమైన ఆలోచనలను,సహృదయతను కొనియాడారు.విద్య పట్లప్రభు సార్ కి గలభావాలను,ముందుచూపును గుర్తు చేశారు.ప్రభు సార్ ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభు సార్ తో తనకున్న అనుబంధాన్ని,అనుభవాన్ని, గురు శిష్యుల బంధాన్ని గుర్తు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో ప్రభు సార్ తనయుడు, లార్డ్స్ అడ్మిన్ ఇంచార్జ్ మణిశరణ్, డైరెక్టర్ సిద్దాల శ్రీలత,డీన్ సతీష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామిడి సంతోష్ ,శ్రీ భానూరు శ్రీనివాస్ రెడ్డి ,ఇన్చార్జ్ మేడం శ్రీమతి రేఖ మరియు ఉపాధ్యాయ బృందంపాల్గొని ప్రభు సార్ కి నివాళులు అర్పించారు.



# నేడు రాష్ట్రానికి నితిన్ గడ్కరీ

### వివిధ రహదారి ప్రాజెక్టులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో రహదారి మౌలిక సదుపాయాల కల్పనకు అతిపెద్ద ముందడుగు పడిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 5న రూ.5,413 కోట్ల విలువైన వివిధ రహదారి ప్రాజెక్టులకు ప్రారంభం, భూమిపూజ చేయనున్నారని తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ రహదారి ప్రాజెక్టులు తెలంగాణ రాష్ట్రంలో కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని, ఆర్థిక వృద్ధిని పెంపొందిస్తాయని, ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని వివరించారు. దృఢమైన, భవిష్యత్ అవసరాలను తీర్చగలిగే మౌలిక సదుపాయాల కల్పన ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతర సహకారాన్ని అందిస్తూనే ఉంటుందని వివరించారు. తెలంగాణలోని 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. నితిన్ గడ్కరీ చేతుల మీదుగా సుమారు రూ.5,413 కోట్లతో 167 కి.మీ. మేర మొత్తం 26 ప్రాజెక్టుల పనులకు సంబంధించిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు వద్ద జరిగే కార్యక్రమంలో, అలాగే హైదరాబాద్‌లోని అంబర్ పేట్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ రెండు చోట్ల నుంచి వేర్వేరు కార్యక్రమాలను నితిన్ గడ్కరీ వర్చువల్‌గా భూమిపూజతో పాటు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారని కిషన్‌రెడ్డి వివరించారు. సిర్పూర్ –కాగజ్‌నగర్ ప్రాజెక్టు విలువ రూ.3,862 కోట్లు ఉంటుందని కిషన్‌రెడ్డి తెలిపారు. రూ.3,694 కోట్ల వ్యయంతో 123 కిలోమీటర్ల పొడవున నిర్మించిన రహదారుల ప్రారంభోత్సవం, రూ.168.47 కోట్ల వ్యయంతో 8.1 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రహదారికి భూమిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ ప్రాజెక్టు విలువ రూ.1,552.91 కోట్లు అని తెలిపారు. రూ.895.64 కోట్ల వ్యయంతో 22.57 కిలోమీటర్ల పొడవున నిర్మించిన రహదారుల ప్రారంభోత్సం, రూ.657.27 కోట్ల వ్యయంతో 20.87 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రహదారికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ భూమి పూజ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ. 3,694 కోట్లతో సుమారు 5 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం జరగనుంది. నిర్మల్– ఖానాపూర్ మధ్యలో 17.79 కి.మీ. మేర రోడ్డు వెడెల్పు పనులు పూర్తయ్యాయి. దీనికి ప్రారంభోత్సవం చేస్తారు. అలాగే మంచిర్యాల్ – రేపల్లెవాడ మధ్యలో 42 కి.మీ. మేర రూ.2001 కోట్లతో నాలుగు వరుసల పనులు పూర్తయ్యాయి, రేపల్లె నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు 52.6 కి.మీ మేర రూ 1,525 కోట్లతో నాలుగు వరుసల పనులకు ప్రారంభోత్సవం చేస్తారు. నాగ్‌పూర్– హైదరాబాద్ సెక్షన్‌లో కడ్తాల్ వద్ద రూ.23.54 కోట్లతో పూర్తయిన ఆరు లైన్ల అండర్ పాస్ పనులు ప్రారంభిస్తారు. 44వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్‌పూర్ –హైదరాబాద్ సెక్షన్‌లో సర్వీస్ రోడ్లు, జంక్షన్ల మార్పుల పనులు (నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో) పూర్తయ్యాయి. వీటిని కూడా నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు. 44వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్‌పూర్ – హైదరాబాద్ సెక్షన్‌లో 1. ఆరాంఘర్ %–% శంషాబాద్ మధ్యలో 10 కిలోమీటర్ల మేర ఆరు వరుసల పనులకు భూమిపూజలో నితిన్ గడ్కరీ పాల్గొంటారు. 202వ నెంబరు జాతీయ రహదారిపై హైదరాబాద్‌లోని అంబర్ పేట 6 నెంబర్. జంక్షన్ వద్ద 1.47 కిలోమీటర్ల మేర రూ.415 కోట్లతో నిర్మించిన ఫ్లైఓవర్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. 65వ నెంబరు జాతీయ రహదారిపై హైదరాబాద్ లోని బిహెచ్ఇఎల్ జంక్షన్ వద్ద రూ.172.56 కోట్లతో నిర్మించిన ఫ్లైఓవర్‌కు ప్రారంభోత్సవం, 44 వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్‌పూర్ %–% హైదరాబాద్ సెక్షన్‌లో మెదక్ జిల్లా రెడ్డిపల్లి జంక్షన్ వద్ద ఆరు వరుసల అండర్ పాస్, సర్వీస్

## ‘మిస్ వరల్డ్’తో ప్రపంచ పర్యాటకంలో తెలంగాణ

హైదరాబాద్: హైదరాబాద్ వేదికగా జరిగే భారీ ఈవెంట్ ‘మిస్ వరల్డ్’ పోటీలకు తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వడం వెనుక బహుముఖ ప్రణాళికను రూపొందించింది. తెలంగాణలో ఉన్న అద్భుత చారిత్రక, సాంస్కృతిక, పర్యాటకం గురించి ప్రపంచ దేశాలకు తెలియజెప్పడమే కాకుండా విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించే లక్షంతో మిస్ వరల్డ్ వేడుకకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రచించింది. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన తెలంగాణను దేశంలో ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా రూపుదిద్దడం, పర్యాటక రంగంలో రూ.15 వేల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ తొలి టూరిజం పాలసీని రూపొందించింది. ఈ నూతన పర్యాటక పాలసీని విశ్వవ్యాప్తం చేసేందుకు మిస్ వరల్డ్ పోటీలను సరైన వేదికగా తెలంగాణ సర్కార్ ఉపయోగించుకుంటుంది. తద్వారా భవిష్యత్తులో విదేశీ పర్యాటకుల సంఖ్యను మరింత పెంచుకోవడమే కాకుండా రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించేందుకు ప్రణాళికలు అమలు చేస్తోంది. ఇక ఉపాధి అవకాశాలు పర్యాటక రంగం అభివృద్ధి చెందే కొద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉండడంతో ఈ రంగాన్ని బలోపేతం చేసేందుకు అందివచ్చిన అవకాశంగా ‘మిస్ వరల్డ్’ పోటీలు వేదిక అవుతున్నాయి. ఇలా బహుముఖ కార్యాచరణతో చేపట్టే అందగత్తెల పోటీలకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### విదేశీ పర్యాటకుల సందర్శన రెట్టింపయ్యే అవకాశం

మిస్ వరల్డ్ పోటీల కారణంగా తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించే విదేశీ పర్యాటకుల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రెట్టింపు అయ్యే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ భారీ వేడుకలో పాల్గొనేందుకు 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. దీనికితోడు 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్ ఈవెంట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం కల్పించి తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు తద్వారా ప్రపంచ పర్యాటకంలో తెలంగాణను ప్రముఖంగా నిలిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోంది. 2024లో తెలంగాణను 1,55,113 మంది విదేశీ పర్యాటకులు సందర్శించారు. వీరి సంఖ్య ఈ ఏడాది రెట్టింపయ్యేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను ఉపయోగించుకుంటోంది. పలు దేశాలకు చెందిన అందగత్తెలు ఒక్కొక్కరుగా హైదరాబాద్ నగరానికి చేరుకుంటున్నారు. వారందరికి స్థానిక సంప్రదాయ వస్త్రధారణలో ఉన్న నిర్వాహకులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆహ్వానించి తీసుకువస్తున్నారు. ‘మిస్ వరల్డ్’ పోటీలలో భాగంగా హైదరాబాద్, వరంగల్ వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి , రామప్ప, నాగార్జున సాగర్, పోచంపల్లి, పిల్లలమర్రి వృక్షం వంటి ప్రముఖ పర్యాటక ప్రదేశాలను ‘మిస్ వరల్డ్’ కంటెస్టెంట్‌లు సందర్శించేందుకు అవసరమైన షెడ్యూల్‌ను నిర్వాహకులు ఖరారు చేశారు. అన్నింటికీ మించి హైదరాబాద్‌కి తలమానికంగా ఉన్న చార్మినార్‌ను ఈ నెల 12న సందర్శించనున్నారు. హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వ గొప్పదనం ప్రపంచానికి తెలియజేసేలా చార్మినార్, లాడ్ బజార్‌లలో మిస్ వరల్ కంటెస్టెంట్ లు ‘హెరిటేజ్ వాక్ ‘ నిర్వహిస్తారు. ఇందుకు అనుగుణంగా అక్కడ శోభాయమానంగా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతున్నారు. చారిత్రక వారసత్వానికి ప్రతిరూపంగా ఉన్న చౌమల్ల ప్యాలెస్‌ను సందర్శించి ఓల్డ్ సిటీ (పాతబస్తీ) ఘనమైన చరిత్ర, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేస్తారు.

## గాలివాన బీభత్సం

రోడ్డుపై పడింది. కోహెడ మండల వ్యా ప్తంగా ఒక్కసారిగా బలమైన ఈదురుగాలులు ప్రజలను తీవ్రభయాందోళనలకు గురిచేశాయి.కోహెడ మండల కేంద్రంలో విద్యుత్ స్తంభం నెలకొరగా, విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. కొన్ని చోట్ల చెట్లు విరిగి పడటంతో ఇంటి పైకప్పు ప్రహరీ గోడలు ధ్వం సమయ్యాయి. కామారెడ్డి జిల్లా, రాజంపేట మండలంలో ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావారణం చల్లబ డి ఈదురు గాలులతో పాటు రాళ్ల వర్షం కురవడంతో రైతులు అ తలాకుతలమయ్యారు. ఆరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో రైతు లు ఆందోళనకు గురయ్యారు. ఈదురుగాలులతో రాళ్ల వర్షం ప డడంతో రోడ్లపైన చెట్లు విరిగిపడ్డాయి. రాకపోకలకు అంతరా యం కలిగింది. రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది.

## ప్రముఖ యోగా గురువు బాబా శివానంద కన్నుమూత

వారణాసి: ఆరోగ్య సమస్యల కారణంగా ఆధ్యాత్మిక గురువు, పద్మశ్రీ గ్రహీత బాబా శివానంద శనివారం రాత్ర కన్నుమూశారు. ఆయన వయస్సు 128 సంవత్సరాలుంటుందని ఆయన శిష్యులు తెలిపారు. బాబా శివానందను ఏప్రిల్ 30న బిహెచ్‌యూ ఆసుపత్రిలో చేర్చారు. ఆయన పార్థివ శరీరానికి అంజలి ఘటించడానికి ఆయన భౌతిక కాయాన్ని కబీర్‌నగర్ కాలనీలోని ఆయన ఇంట్లో ఉంచారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, ఆయన అనేక తరాలకు స్ఫూర్తి ప్రదాత అని ప్రధాని నరేంద్ర మోడీ తన ‘ఎక్స్’ పోస్ట్‌లో కీర్తించారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న సిల్హెట్‌లో 1896 ఆగస్ట్ 8న ఆయన జన్మించారు. ఆయనకు ఆరేళ్ల వయస్సు ఉ న్నప్పుడు ఏర్పడిన క్షామంలో ఆయన తల్లిదండ్రులు మరణించారు. నాటి నుంచి ఆ యన పొదుపు, క్రమశిక్షణ, సగం కడుపుకే తినడం వంటి పద్ధతులు అలవరచుకున్నారు. యోగ, ఆధ్యాత్మికత ద్వారా సమాజానికి సేవలందించినందుకుగాను ఆయనకు 2022లో పద్మశ్రీ అవార్డును బహుకరించారు.

## మావోలతో మాటల్లేవ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరం. నక్సల్స్ సమస్యను సామాజిక కోణంతో చూస్తున్నామని చెప్పడమేంది? ఇదెక్కడి పద్ధతి? మావోయిస్టుల చేతిలో తుపాకులున్నాయి. గిరిజనులను, అమాయకులను కాల్చి చంపుతున్నారు. బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారు. ఇంత జరుగుతుంటే సామాజిక కోణంతో చూడాలని చెప్పడమేంది? కాంగ్రెస్ ప్రభుత్వాలే కదా మావోయిస్టులను నిషేధించింది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ కాంగ్రెస్ నాయకులే నక్సల్స్‌తో చర్చలు జరపాలని చెప్పడం వాళ్ల ద్వంద్వనీతికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. “అసలు ఇక్కడ మావోయిస్టులపై నిషేధం ఉంది కదా? నిషేధం విధించింది ఇక్కడి పాలకులే కదా. మరి మావోయిస్టులపై నిషేధం తొలగించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? సమాధానం చెప్పా లి. నిషేధం తొలగించకుండా, తుపాకీ పట్టుకొని అమాయకులను కాల్చి చంపుతున్నోళ్లతోని చర్చలేంది? గిరిజనుల చేతిలో తుపాకులుండవ్ కదా? వాళ్లు ఎవరినీ చంపరు. వాళ్లు మనుషులను చంపడానికి బాంబులు పెట్టరు. అవన్నీ చేసేది మావోయిస్టులే. ఆ నిషేధిత సంస్థతో ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపుతుంది’ అని ప్రశ్నించారు. ‘కెసిఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వస్తడు. మళ్లా కనబడడు. కెసిఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోటీ పడి నక్సల్స్ గురించి మాట్లాడుతున్నరు’ అని మండిపడ్డారు. ‘మహాముత్తారంలో ఎస్ఐ భార్య సీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని చంపేశారు. అప్పుడే కానిస్టేబుల్‌ను చంపేశారు. దూరదర్శన్ జర్నలిస్టును చంపేశారు. బిజెపి నాయకులు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్న గోపన్నను చంపేశారు. అంతెందుకు మీ కాంగ్రెస్ నాయకులను ఎంతో మం ది చంపేశారు. శ్రీపాదరావు వంటి అజాత శత్రువును కూడా నక్సల్స్ చంపేశారు. కెసిఆర్ టిడిపిలో ఉండగా ఆ పార్టీ నాయకులను ఎంతోమందిని నక్సల్స్ చంపేశారు. అప్పుడెందుకు మీరు మాట్లాడలేదు. బాంబులు అమర్చి పోలీసులను తునాతునకలు చేసి నక్సల్స్ చంపుతుంటే రేవంత్ రెడ్డి, కెసిఆర్ సమర్థిస్తారా?..గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సమర్థిస్తారా? సమాధానం చెప్పాలి’ అని అన్నారు. ‘మేం మాత్రం మావోలతో చర్చలు జరిపే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వారి వైఖరి మారాల్సిందే. వాళ్లతో చర్చలు జరిపే సందర్భమే రాదు. పాకిస్థాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దేశమంతా ఈ విషయంపై సీరియస్‌గా చర్చలు జరుగుతున్నాయి’ అని అన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు

**కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను తెచ్చిన మహర్షి భగీరథుడు - కలెక్టర్ హనుమంతరావు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్ హనుమంతరావు, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, యాదాద్రి జిల్లా సగర సంగం నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భగీరథుడు తన తపస్సుతో కఠోరమైనటువంటి దీక్షతో దివి నుంచి భువికి గంగను తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్ మాట్లాడుతూ సగరుల కులవృత్తి అయినటువంటి నిర్మాణ రంగంలో సగరులకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలని, నిర్మాణ రంగంలో కావలసిన పనిముట్లను సబ్సిడీ రూపంలో సగరులకు అందివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర నాయకులు గొల్లూరి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి దోసర్ల ఆంజనేయులు సగర, పేట లక్ష్మీపతి సగర, గోల్లూరి బిక్షపతి, బాకారం వెంకటేష్, బాకారం శీను సగర, కల్లెట్ల నాగరాజు సగర, గొల్లూరి యశ్వంత్ సాగర్, గోల్లూరి శివ, గొల్లూరి శ్రీనాథ్ సగర, రాసాల వినయ్ సాగర్, ఎదుటి నందకుమార్ సాగర్,యాదాద్రి జిల్లా సగర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా భగీరథ జయంతి వేడుకలు

**సమస్త జీవకోటికి ప్రాణదారాన్ని అందించిన భగీరథ మహర్షి- జిల్లా అదనపు కలెక్టర్ రాజ్ కుమార్**



నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధినల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వం మరియు నల్లగొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,తన కఠోర తపస్సు తో గంగా జలాన్ని దివి నుండి భువికి తీసుకొచ్చి సమస్త జీవకోటికి ప్రాణదారాన్ని అందించిన మహనీయులు శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.. ప్రభుత్వం అధికారికంగా ఇట్టి వేడుకలను నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, జిల్లా డిపి ఆర్ఓ. వెంకటేశ్వర్లు సగర, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రామయ్య, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇస్తాయిర్ ,నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సగర,రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లేట్ల మారయ్య సగర, మాజీ జిల్లా అధ్యక్షుడు గంట కృష్ణ సగర,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు నేర్లకంటి వసంత సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కర్నాకర్ సగర, సీనియర్ నాయకులు నేర్లకంటి పెద్ద జంగయ్య సగర,జోగిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఉంగరాల వేమయ్య సగర, జిల్లా కోశాధికారి కొలుగూరి ప్రవీణ్ సగర,సీనియర్ నాయకులు నేర్లకంటి సుధాకర్ సగర, పెండెం వెంకటేష్ సగర,గొల్లూరి యాదయ్య సగర,కొట్టాల గ్రామ సగర సంఘం అధ్యక్షుడు గంట యాదయ్య సగర,మర్రి శశిధర్ సగర, మర్రి శ్రవణ్ సగర,గొల్లూరి సురేందర్ సగర,గొల్లూరి యాదయ్య సగర,ధనలక్ష్మి సగర, దుంపల బిక్షమయ్య సగర తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని భగీరథ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు

# 10 వ తరగతి ఫలితాలలో 95 మంది సిద్ధార్థ విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి, నూటికి నూరు శాతం ఉత్తీర్ణత

**చక్కటి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంచర్ల ఇంద్రారెడ్డి**



ఎల్బీనగర్, 4 మే: 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో వనస్థలిపురంలోని సిద్ధార్థ విద్యా సంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగరవేశారు. ఈ ఫలితాల్లో పాఠశాల చెందిన విద్యార్థిని 582 మార్కులు సాధించగా, 500/600 మార్కులకుపైగా 95 మంది విద్యార్థులు మార్కులు సాధించి సాధించిన విద్యార్థులను సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంచర్ల ఇంద్రారెడ్డి, కరస్పాండెంట్ కె. నాగలక్ష్మిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులను విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించ డానికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యా బోధనను అందించడంలో అధ్యాపక బృందం ఉత్తమ ఫలితాలు సాధిస్తుందని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థికి పాఠశాల విద్యార్థి దశ ఎంతో కీలకమని, విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి నప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఆయన తెలిపారు. సిద్ధార్థ విద్యాసంస్థల్లో సామాన్యులకు సైతం కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో తక్కువ ఫీజులతో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి

**సిసిపిఎం రాష్ట్ర నేత మల్లేశ్**



మిర్యాలగూడ మే 4:- (వార్త మిర్రర్) కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల కారణంగా పేద ప్రజల జీవితాలు పతనమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను, కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాపాడుకోవాలని కోరారు. దేశభక్తి సార్వత్రిక సమ్మెకు ఐఎన్టీయూసీ,ఏఐటియుసి, సిఐటియు, బిఆర్టియు, టియుసిఐ, ఐఎఫ్టియు, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి, ఏ ఐయుటియుసి, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ సంఘాల అసోసియేషన్లు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. కార్మికులు సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిఐటియు నాయకులు తెలుకుంట్ల పాపిరెడ్డి, కార్మిక సంఘం నాయకులు వేణు, శ్రీను, ప్రసాద్ ఉన్నారు.

# జాజుల శ్రీనివాస్ గౌడ్ సన్మానించిన బీసీ సంఘాల నేతలు



సంస్థాన్ నారాయణపూర్ మే 4 :( వార్త మిర్రర్ )

గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్న నిర్విరామముగా చేసిన ఉద్యమ ఫలితమే ఈ విజయం. ఏప్రిల్ 2 న ఢిల్లీ కేంద్రంగా జంతర్మంతర్ లో దాదాపు 2000 మంది బీసీ శ్రేణులతో జాజుల శ్రీనన్న నేతృత్వంలో జరిగిన బీసీల పోరు గర్జనపలితమే ఈరోజు కేంద్ర క్యాబినెట్ తీసుకుని నిర్ణయం అని ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ నీ శాలువాతో సన్మానించిన బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ అయిన మాట్లాడుతూ మన ఉద్యమం ఇంతటితో ఆగకుండా మేమెంతో మాకు అంత వాటా మనకు దక్కేంతవరకు మన ఉద్యమం కొనసాగుతూనే ఉండాలి అప్పటివరకు జాజుల శ్రీను అన్నతో మనం కూడా అడుగులో అడుగు కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొలెపల్లి లక్ష్మణ్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొల్లూరు నవీన్, బీసీ యువజన సంఘం నియోజవర్గ నాయకులు శ్రీకాంత్ , జాజుల భాస్కర్, కొండ రవీందర్, జాజుల రవీందర్, రామ కృష్ణ, ప్రవీణ్, రాము తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు అంబేద్కర్ చిత్రమాలికను అందించిన-విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి నియోజకవర్గం లోని అనంతారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా,బి.ఆర్ అంబేద్కర్ మరియు భారత మాజీ ఉప ప్రధాని డా, బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను ప్రతి గ్రామాల్లో నెలకొల్పాలని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విగ్రహాల ఏర్పాటు కమిటీ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రమాలికను డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అందజేశారు




# ఎల్ బి నగర్ లో ఘనంగా భగీరథ జయంతి వేడుకలు

**సగరులు అన్ని రంగాల్లో రాణించాలి -సూధం శేఖర్ సాగర్**

ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

ఎల్ బి నగర్ సగర సంఘం కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ భగీరథ జయంతి వేడుకల్లో భాగంగా భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముత్యాల సత్తయ్య సగర, సూధం శేఖర్ సాగర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి నాగరికత నేర్పిన జాతి సగర జాతి అని అన్నారు. భగీరథుడు తన తపస్సుతో కఠోరమైనటువంటి దీక్షతో దివి నుంచి భువికి గంగను తీసుకొచ్చినాడని అన్నారు. సగరులు కులవృత్తి అయినటువంటి నిర్మాణ రంగంలో సగరులకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించి నిర్మాణ రంగంలో కావాల్సిన పలుముట్లను సబ్సిడీ రూపంలో సగరులకు ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు ముత్యాల సత్తయ్య సాగర



# గిఫ్టింగ్ స్టూడియో ను ప్రారంభించిన సాయిబాబా

**- అందరికి అందుబాటు ధరలకే ఐటమ్స్ ఉంచాలి**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ చిత్రపురి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి ర్యాప్ గిఫ్టింగ్ స్టూడియో ను ముఖ్య అతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన వి ర్యాప్ గిఫ్టింగ్ స్టూడియో వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడెక్కడికో వెళ్లి గిఫ్ట్ ఐటమ్స్ మరియు ఇతర వస్తువులు తెచ్చుకునేవాళ్ళమని, నేటి అత్యాధునిక టెక్నాలజీ తో మారుతున్న కాలంతో అన్ని మనకి దెగ్గర్లోనే దొరకడం సంతోషకరమైన విషయంమని, అదే విధంగా ప్రజలకు అందుబాటు ధరలు ఉంచి, దిగువ మధ్య తరగతి వారికి కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హరి కృష్ణ మరియు స్నేహ, డిఎస్ఆర్ గ్రూప్ డైరెక్టర్ అమూల్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామం లో సృజన జాతీయ నృత్యోత్సవాలు.

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం లో ఆదివారం అంజనా చౌదరి ఆధ్వర్యం లో సృజన జాతీయ నృత్యోత్సవాలు ముగింపు ఉత్సవం లో శ్రీ రాందాస్ గ్రూప్ చత్తీస్గఢ్ ఫోక్ డాన్స్, శ్రీ శ్రీకాంత్ గ్రూప్ అస్సామీ డాన్స్, శ్రీమతి డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం కూచిపూడి, శ్రీమతి రాధా బృందం లంబాడా డాన్స్, ఒడిసి, కథక్, భరతనాట్యం మొదలైన శాస్త్రీయ నృత్యాలలో కళాకారులూ ప్రదర్శనలు ఇచ్చారు. డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి ఐ ఎఫ్ ఎస్ విసెచైర్మన్ మరియు ఎం డి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ డాక్టర్ ప్రసన్న రాణి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# గత ప్రభుత్వం లక్ష కోట్లు కేటాయించి నామమాత్రపు ఆయకట్టుకు సాగునీరు

## బడ్జెట్ లో 23 వేల కోట్ల రూపాయలను ఇరిగేషన్ శాఖకు కేటాయించి పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం

## ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తాం.. దొడ్డు బియ్యం అక్రమ వ్యాపారానికి ఉపయోగపడింది

## సన్న బియ్యం పై 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు

మిర్యాలగూడ మే 4:-( వార్త మిర్రర్) ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు .ఆదివారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు, పౌరసరఫరాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్ష ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు కు సాగునీరు అందించిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నామని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం బడ్జెట్లో 23,000 కోట్ల రూపాయలను ఇరిగేషన్ కు కేటాయించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు 1100 మంది ఇంజనీర్లను కేటాయించి నీటిపారుదల శాఖ బలపడేలా ముందుకెళ్తున్నామని చెప్పారు. పూడిక కారణంగా నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయిన అన్ని ప్రాజెక్టులలో పూడికతీత పనులు చేపడుతున్నామని, ప్రత్యేకించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూడికతీత పనులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎస్ఎల్బిసి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు జాతీయ స్థాయిలో చర్చించి ఒక ఎక్స్పర్ట్ కమిటీని వేసి ఆ కమిటీ సూచనల మేరకు పనులను ముందుకు తీసుకెళ్తామని, త్వరలోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం డిండి ప్రాజెక్టును చాలా కాలం నిర్లక్ష్యానికి గురి చేసిందని, అలాంటిది తాము అధికారంలోకి రాగానే 1,800 కోట్ల రూపాయలు కేటాయించి టెండర్లు పిలిచి పనులు మెదలు పెట్టామన్నారు. అలాగే గంధమళ్ళ, ఉదయ సముద్రం ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో చేపట్టిన ప్రాజెక్టులన్నింటిని ముందుకు తీసుకు వెళ్ళేందుకు పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరంపై ఎక్కువ దృష్టిలో కేంద్రీకరించి కట్టినప్పటికీ అది కూలిపోయిందని, కాళేశ్వరం పై పెట్టిన ఖర్చు అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సరిపోయేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల గోదావరి జలాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ ఎండాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ ఇరిగేషన్ చెరువులు అన్నిటికీ మరమ్మతులు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇరిగేషన్ శాఖలో లస్కర్ల కొరత తీర్చేందుకుగాను ప్రతి సీఈ కింద 50 నుండి 100 మంది లస్కర్లను అవుట్సోర్సింగ్ పద్ధతిపై నియమించుకునేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇవ్వడం జరిగిందని, మొత్తం 1,800 పోస్టులను 33 జిల్లాలకు కేటాయించామని తెలిపారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ భూ సేకరణను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని మంత్రి ఆదేశించారు.పౌరసరఫరాలపై సమీక్షిస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా , నిలిచిందని గత సీజన్లో 66 లక్షల 70,000 ఎకరాలలో 153.5 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగా, ఈ రబీ సీజన్లో 55 లక్షల ఎకరాలలో 127 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి మొత్తం 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలోనే అధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా మిగిలిపోయిందని అన్నారు. దీంతో పాటు సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేశామన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక మార్పు అని, 80 నుండి 84 శాతం జనాభాకు ఉచితంగా ప్రతి మనిషికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ వ్యాపారానికి ఉపయోగపడేదని, జనాలు తినడానికి ఉపయోగపడలేదని దీనిపై సన్న బియ్యం పై 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బ్రాహ్మణ వెల్యంలో వంటి కాలువలను సైతం పూర్తి చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించి చేపట్టడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు వల్ల చుట్టుపక్కల భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు తనకు అత్యంత బాగా నచ్చిన పథకాలలో సన్న బియ్యం పథకం ఒకటని, ఇది పూర్తిగా పేదవాడి పథకం అని, పేదవాడు అన్నం తిని చల్లగా ఉన్నప్పుడే పేద ప్రజల సంక్షేమాన్ని చూసిన ప్రభుత్వంగా ప్రభుత్వం పేరు గడిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పైన రెండు లక్షల కోట్లు ఖర్చు చేసిందని, ఇతర ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు.ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు అత్యధికంగా 1700 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రోడ్లపై 150 కోట్లు ఖర్చు పెట్టేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అలాగే మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి జూలైలో రహదారుల నిర్మించేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌకధర దుకాణాల పోస్టులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని, 15 రోజుల పాటు సన్నబియ్యం అమ్మేలా చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రికి ఆయన సూచించారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల కింద నిర్వహణ కోసం నిధులు కేటాయించాలని, ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శివన్నగూడెం కింద కిస్టాపురం వరకు కాలువలను పొడగించినట్లయితే ఆ చుట్టుపక్కల ప్రాంతానికి సాగునీరు అందుతుందని, ఎస్ఎల్బీసీ లైనింగ్ కు 442 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, అయితే రానున్న కాలంలో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు పూర్తయితే, ఉదయ సముద్రం కింద ఆయకట్టు పెరగడం వల్ల మొత్తం సుమారు మూడు లక్షలకు పైగా ఆయకట్టు పెరగనున్న దృష్ట్యా కాలువ లైనింగ్ తో పాటు, కాలువలను వెడల్పు చేయాలని, తర్వాత లైనింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఆంధ్ర నుండి వస్తున్న ధాన్యాన్ని నియంత్రించాలని, ముఖ్యంగా ఖమ్మం నుండి ధాన్యం ఎక్కువగా వస్తున్నదని, అక్కడి నుండి ధాన్యం రాకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడే



ఆస్కారం ఉందని అన్నారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంధమల్ల ప్రాజెక్టు కింద భూసేకరణ పెండింగ్లో ఉందని, భూములు కోల్పోయిన రైతుల కు ధర విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పిల్లయిపల్లి ,ధర్మారెడ్డి కాల్వల పనులను వేగవంతం చేయాలని కోరారు. లస్కర్ల కొరతను తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లాయిపల్లి, బుణ్యాధిగాని కాలువ తదితర కాలువల కింద నిర్వహణకు నిధులు కేటాయించాలని కోరారు. శాలిగౌరారం ప్రాజెక్టు షట్టర్లు పనిచేయడం లేదని, గుర్రపుడెక్క ఎక్కువగా ఉందని వెంటనే నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ విషయంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలువల కింద భూ సేకరణ పనులు వేగవంతం చేసేందుకు 500 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు .మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న 4 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద కిస్టాపురం వరకు కాల్వను పొడగించాలని, మునుగోడు నియోజకవర్గంలో 148 గొలుసు కట్టు చెరువులు నిర్వహణ లేకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయాయని, వీటికి మరమ్మతులకు బడ్జెట్ కేటాయించాలని, మునుగోడు ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమని ,అందువల్ల ఇరిగేషన్ విషయంలో ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో చింతపల్లి, కిష్టం పల్లి కింద భూసేకరణను కొనసాగుతున్నదని, నక్కలగండి రిజర్వాయర్ సెంటర్లు పూర్తి చేయాలని, పెల్లి పాకాల రిజర్వాయర్ నిధులు ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని మంజూరు చేయించాలని, ఫోగిళ్ల, కొంకలపల్లి, అంబా భవాని, ఏకెబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అటవీ సమస్యలు ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు పూర్తిచేసేలా చూడాలని కోరారు. అదేవిధంగా పౌరసరఫరాల శాఖపై జరిగిన చర్చ సందర్భంగా దేవరకొండ పరిధిలోని రైస్ మిల్లర్లకు ఇదివరకే నిర్దేశించిన ధాన్యం కేటాయింపు లక్ష్యం పూర్తయినందున ధాన్యం కేటాయింపును పెంచి ప్రస్తుత రబీలో వస్తున్న ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా ఆదేశించాలని కోరారు .భువనగిరి ఎమ్మెల్యే కుంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ధాన్యం కొనుగోలులో తన నియోజకవర్గంలో ఎక్కడ తాలూ, తరుగు పేరుతో ధాన్యాన్ని తీయడం లేదని, ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతులకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ కి సంబంధించి బునియాది గాని కాలువ, పిల్లాయిపల్లి కాలువలకు 500 కోట్లు ఇవ్వడం సంతోషమని, అయితే కాల్వపనులను త్వరగా మొదలుపెట్టి పూర్తిచేయాలని , కాలువలకు సంబంధించి భూసేకరణ త్వరితగతిని పూర్తిచేయాలని, బస్వాపురం ప్రాజెక్టు భూసేకరణకు పెండింగ్లో ఉన్న నిధులు వెంటనే మంజూరు చేయాలని, అలాగే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న అపరేషన్ ఓటీలను క్లియర్ చేయాలని కోరారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజ్ టు కు సంబంధించిన అనుమతులు వెంటనే ఇప్పించాలని, నిడమనూరు చెరువును నింపుకునేందుకు అనుమతి ఇవ్వాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింది ఎత్తిపోతలను గురించి ఆలోచించాలని , జంగిల్ క్లియరెన్స్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న రూ1.20కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలని, డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే ఈ రెండు నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని, శివన్నగూడెం రిజర్వాయర్ నుండి నారాయణపూర్ వరకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని, ఉదయసముద్రం కింద కృష్ణంపల్లి వరకు కాలువను పొడిగించాలని, మునుగోడు నియోజకవర్గానికి ఇటీవల కాలంలో ఫార్మ కంపెనీలు వస్తున్నాయని దీనివల్ల భూ సారం కోల్పోతుందని, అందువల్ల వీటిని నిలువరించాలని, ధాన్యం సేకరణలో భాగంగా అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా లారీలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని, తాలూ,తరుగు వంటివి తీయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .మరో ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ దున్నపోతుల గండి భూసేకరణను పూర్తి చేయాలని కోరారు.రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్ పౌరసరఫరాల శాఖపై జరిగిన సమీక్ష సందర్భంగా ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.రాష్ట్ర ఆర్ అండ్ ఆర్, సమాచార పౌరసంబంధాల శాఖ ఇన్చార్జి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆర్ అండ్ ఆర్ కు సంబంధించిన సమస్యలపై సమాధానాలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమీక్ష సందర్భంగా పెండింగ్లో ఉన్న భూసేకరణ, ఇతర సమస్యలకు సంబంధించి వివరణలు ఇచ్చారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి వందన సమర్పణ చేయగా, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లు శ్రీనివాసరావు, అహ్మద్ హుస్సేన్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్, హనుమంతరావు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఆర్డీఓలు హాజరయ్యారు.

## రాష్ట్ర సగరులకు భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు

## మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి



నాగోల్ అరుణోదయ కాలనీలో మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు మీడియాతో మాట్లాడుతూ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా తెలంగాణ సగర కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కఠోర శ్రమ పట్టుదలతో ఎంతటి ఆశయాన్ని అయినా సాధించగలమని నిరూపించిన మహనీయులు భగీరథుడు అని కొనియాడారు. గంగను భువికి తీసుకువచ్చి ప్రజలకు వరంగా అందించిన మహా రుషి భగీరథ మహర్షి అని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. నిర్మాణరంగంలో సగరులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. నిర్మాణ రంగంలో పనిముట్లను కూడా సబ్సిడీ రూపంలో సగరులకు ప్రభుత్వాలు అందించడం లేదని అన్నారు మన ఆలోచన సాధన సమితి తో కలిసి బీసీల హక్కులకై, బీసీ రాజ్యాధికారానికి సగరులు ముందువరుసలో ఉండాలని తెలిపారు




## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు

## ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలి, లేకుంటే సమ్మెకు సిద్ధం

మిర్యాలగూడ మే 4:- (వార్త మిర్రర్) ముఖ్యమంత్రి తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేకుంటే సమ్మెకు సిద్ధమని ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో గేట్ వద్ద సమ్మె పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తాం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనాలు ఇప్పిస్తామని వాళ్ళు ముందే చెప్పినారు వారు చెప్పిన విషయాన్ని కార్మికులుగా ఆర్టీసీ కార్మికులుగా అడుగుతున్నామన్నారు. ఇచ్చిన హామీలే నెరవేర్చండి, ప్రభుత్వంలో ఆర్టీసీను విలీనం చేయండి, కార్మికుల పని భారాన్ని తగ్గించండి, కార్మికులకు రావాల్సిన రెండు పే స్కేలు ఇప్పించండి ఇవి మీరు చెప్పిన ముఖ్యమంత్రి చర్చల ద్వారా పరిష్కరించి సమ్మె నివారిస్తారని అనుకుంటున్నాం, హక్కుల సాధన కోసం సమ్మెలోకి వెళ్ళటానికి సిద్ధంగా ఉన్నాం కానీ ముఖ్యమంత్రి సమస్యలన్నీ పరిష్కరిస్తారని ఆశాభావంతో ఉన్నామని సమ్మెకు సన్నద్ధంగా పోస్టర్లు ఆవిష్కరించారు. అన్ని యూనియన్ల కార్మికులు, సిద్ధంగా ఉన్నారు, వేచి ఉన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో అనివార్య పరిస్థితుల్లో మాత్రం సమ్మెకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డిపో జేఏసీ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాండురంగయ్య, జిల్లా సీనియర్ నాయకులు నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు పి.రాము, ఎండి బేగ్, డిపో కార్యదర్శి బివై కోటయ్య, డిపో అధ్యక్షులు వెంకన్న, రాయన్న మధు, వెంకన్న, బాలునాయక్, అంజయ్య యున్నారు.



## మెట్టుగూడ ఉమామహేశ్వర సైత

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 3.... మెట్టుగూడ లోని శ్రీ ఉమామహేశ్వర సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శ్రీ కాలభైరవ స్వామి,శ్రీ ఆంజనేయ స్వామి మరియు నవగ్రహాల విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఈ కార్యక్రమానికి సుక్క గణేష్ ముదిరాజ్, తునుకోజు శ్రీనివాస చారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఘనంగా ప్రత్యేక పల్లకి సేవ

వార్త మిర్రర్ రాయికల్ మే 4 వారాలలో తొలి దినమైన ఆదివారం తిథుల్లో సప్తమి సూర్యారాధనకు ప్రశస్తం. యింతటి పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం, ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. భాను సప్తమి ( భానువారేదే) అరుదైన పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. ఈ సందర్భంగా ఆలయ పూజారి చిల్ల ముక్కు నాగరాజు మాట్లాడుతూ సర్వ దేవాత్మకుడు ఆదిత్యుడు ప్రాతః కాలాన్నే స్నానం చేసి, శుచిగా ' సూర్యుని నమస్కరిస్తే చాలు - పాప నిర్మూలనం జరిగి, పవిత్రుల మవుతామని మహా భారతం లో శ్రీ కృష్ణుడు భోదించాడు. సూర్యోదయ సమయంలోని రోగహరణ శక్తి ఉష సూర్య కిరణాల వలన కలిగే వికసన శక్తి చేతనే సర్వ జగతి చేతనత్వం పొందుతోంది.ఇవ్వడం, లాలించడం, పాలించడం, కర్మ చేయడం చేతుల లక్షణం. సూర్య కిరణాలు ఈ నాలుగు పనులతో విశ్వానికి హితాన్ని, రమ్య తనీ అందిస్తాయి. కనుక హిరణ్యబాహువు అని కీర్తించారు. ఈ కిరణాలను ప్రపంచమంతా పరచి వాటి ద్వారా సకల చరాచరాలకు ప్రాణశక్తిని అందిస్తున్న వ్యాపకత్యం ఈయననే విష్ణువు అన్నారు. కిరణాల కున్న గమన లక్షణం బట్టి గరుత్మంతుడని పేర్కొన్నారు. కిరణాలనధిష్టించిన ఆదిత్యుడు గరుడ వాహనారూఢుడు. ప్రాణశక్తి ప్రదానంతో సృష్టిని నిర్వహిస్తాడు, కనుక బ్రహ్మ, స్థితి, పోషణ కలిగించే శ్రీహరి వారం అంటే సర్వ జీవసముహం. వారికి శక్తి నిచ్చే ఆశ్రయ శక్తి (ఆయనం) ఈతడే కనుక సూర్య నారాయణుడు. ఉత్తరాయణ పుణ్యవేళ, దైవీ యమైన సూర్య కాంతులు మన ప్రాంతాలకు సముజ్జ్వలంగా లభిస్తాయి. ఈ కాంతిగమన పరిణామాన్ని రథం మారడంగా చెప్పి, సప్త సంఖ్యా ప్రధానత చేత సప్తమి తిథిని రథసప్తమిగా సూర్యారాధనకు వినియో గించడం మన సంప్రదాయం. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వద్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రేటరి వొడ్నాల శ్రీనివాస్, సూర్య ధన్వాంతరీ దేవాలయం ధర్మకర్త, ఎస్ ఏ (తెలుగు)జడ్ పి హెచ్ ఎస్ జాబితా పూర్ భారతాల రాజ సాగర్, శ్రీధర్, పెద్ది శ్రీనివాస్, నాగేశ్వర్, సత్యనారయణ. మల్లారెడ్డి, నల్ల వెంకటేశం, శశి భూషణ్, హిమవంత్ తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన

## ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 04ప్రాథమిక సహకార సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి వ్యవసాయ మార్కెట్ చౌటుప్పల్ డి నాగారం గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ధాన్యం కేంద్రాలు రైతులు, హమాలీలు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కాంట్రా వేసిన బస్తాలను కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలని అన్నారు. రైస్ మిల్లులులో లారీలను త్వరగా దిగుమతి చేసుకొని సెంటర్లకు పంపించవలసిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో ఎరుకల రమేష్, సెంటర్ ఇన్చార్జులు బి అనిల్, ఎం మహేష్ రైతులు పాల్గొన్నారు..



## లాలాపేట సాయి నగర్ డబల్ బెడ్ రూమ్

## ఇండ్ల నిర్మాణ సమస్యలను తెలుసుకున్న బిజెపి నాయకులు

ఇండ్లను పూర్తి చేసి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కోరిన స్టాలిన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 3...... సికింద్రాబాద్ నియోజకవర్గం లోని తార్నాక డీజిల్ లోని లాలాపేట్ లోని సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ సమస్యపై కమిటీ అధ్యక్షులు స్టాలిన్ కమిటీలో చర్చించారు.దాన్ని స్పందించిన ప్రభుత్వ అధికారులు, రైల్వే డిపార్ట్మెంట్, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, జిహెచ్ఎంసి డిపార్ట్మెంట్, విద్యుత్ డిపార్ట్మెంట్, సంబంధించిన అధికారులు సమస్యకు సంబంధించిన విషయాల సేకరించి తొందరగా పరిష్కారం చేస్తామని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల సారంగపాణి, నాగేశ్వర్ రెడ్డి,ప్రభు గుప్తా, వీరన్న,గణేష్ ముదిరాజ్,శ్యాంసుందర్,ఉపేందర్ యాదవ్,సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ బస్తి అధ్యక్షులు కృష్ణ వేణి(స్టాలిన్), బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్, సునీల్ ముదిరాజ్,లక్ష్మమ్మ, బజ్జి,సంజీవ్,రాజమల్లమ్మ,పరశురాం,రవి, గోన, అను, అంజమ్మ ,ఇంకా బస్తీ వాసులు పాల్గొన్నారు.



## సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రులకు బొకే ఇచ్చి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ,అధికారులు

మిర్యాలగూడ మే 4:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల పని తీరు సమీక్ష సమావేశానికి ఆదివారం మధ్యాహ్నం మిర్యాలగూడ చేరుకున్న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు హెలికాప్టర్ లో రాగా నార్కట్ పల్లి- అద్దంకి బై పాస్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన హేలీ ప్యాడ్ వద్ద ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎస్పీ కె.రాజశేఖరరాజు వేర్వేరుగా బోకేలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రుల వెంట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లున్నారు.



## శ్రామిక శక్తి అవార్డులు పొందిన ఎస్కే బడేసాబ్,లింగస్వామి లకు ఘనంగా సన్మానం చేసిన జనగాం కాంగ్రెస్ పార్టీ

సంస్థాన్ నారాయణపూర్ మే 4 :( వార్త మిర్రర్ )

నారాయణపురం మండల కేంద్రంలోని జనగాం మేడే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఛైర్మెన్ ఆర్ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఐఎన్టీయుసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ లింగస్వామికి శ్రామిక శక్తి అవార్డులు అందుకున్నారు.వారికి సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియచేశారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ముందు భవిష్యత్తులో కూడా కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు అందే విధంగా కృషి చేయాలి అని రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థాయిలో అవార్డులు పొందాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్,కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,గడ్డం మల్లయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,మంచాల దశరథ,గడ్డం అంజయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిల్లర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 04

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మండల పరిధిలోని వారు చదువుకున్న జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ కొయ్యాల గూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 17 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు చంద్రమౌళి, హనుమంతు ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమెంటో లు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మెట్టుగూడ శ్రీ ఉమామహేశ్వర సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ శతాబ్ది ఉత్సవాలు

### ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేసిన నగర డిప్యూటీ మేయర్ దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 3 : శ్రీ ఉమా మహేశ్వర సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మెట్టుగూడ, సికింద్రాబాద్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ కాలభైరవ స్వామి ప్రణా ప్రతిష్ట, శ్రీ అంజనేయ స్వామి, నవగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమాలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శతాబ్ది ఉత్సవాలకు హాజరైనందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, దేవాలయం అభివృద్ధికి సహకారం అందించేందుకు తమ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కేవలం కమ్యూనిస్టులు

### సంపన్నులపై ఆర్థిక భారాన్ని మోపాలి

### ఓట్లు సీట్లు ప్రామాణికం కావు

### లివిఎస్.బోస్,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్,మే : ఓట్లు,సీట్లు ప్రామాణికం కాకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది కేవలం కమ్యూనిస్టులేనని,సంపన్నులపై ఆర్థిక భారాన్ని మోపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్.బోస్ ఉద్ఘాటించారు.సీపీఐ మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విఎస్.బోస్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు ప్రాధాన్యత ప్రామాణికం అయినప్పటికీ,ప్రస్తుతం రాష్ట్రంలో,దేశంలో పాలకవర్గాలు ప్రజా సమస్యల పరిస్కారానికి మాత్రం చొరవ చూపడం లేదని విమర్శించారు.పాలకులు నష్టదాయక విధానాలను అనుసరిస్తున్నారని ధ్వజమెత్తారు.అదే విధంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించాలని, ఇందిరమ్మ ఇళ్ళను కాలయాపన చేయకుండా కేటాయించాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇటీవలి కాలంలో అమలు అవుతున్న నయా ఉదారవాద,ఆర్థిక సంస్కరణలో భాగంగా ప్రస్తుత మోదీ ప్రభుత్వం ప్రత్యక్ష పన్నులను గణనీయంగా తగ్గించి,రెవిన్యూ రాబడికి ప్రధానంగా పరోక్ష పన్నుల పైనే ఆధారపడ్తున్నదని,ప్రశోయక్ష పన్నుల జాబితాలోకి సంపన్నులు,పారిశ్రామికవేత్తల ఉద్యోగస్తుల నుండి వసూలు చేసే కార్పొరేటు ఇన్కమ్ టాక్సు వగైరాలుండగా,పరోక్ష పన్నుల జాబితాలోకి పెట్రోలు,విధించే పన్నుల వివిధ సరుకుల,సేవల విక్రయంలో విధించే జి.ఎస్.టి వగైరా పన్నులుంటాయని వారు అన్నారు. 2023లో కార్పొరేట్ పన్ను 30 నుండి 22 శాతానికి తగ్గించారు. సంపద పన్ను తగ్గింపు వల్ల 2000



కోట్ల రూపాయలు,కార్పొరేట్ పన్ను తగ్గింపుతో మూడు లక్షల కోట్ల రూపాయల రెవిన్యూ లోటు 2024లో కలిగింది. మొదటసారిగా కార్పొరేట్ పన్ను చెల్లింపులు ఆదాయం పన్ను కంటే తగ్గిపోయాయని ఫలితంగా పారిశ్రామికవేత్తలు, అత్యంత ధనికుల లాభాలు గత మూడు సంవత్సరాల్లో 57 శాతం పెరిగినవని వారు ఉద్ఘాటించారు.దేశంలో ధనికులు రోజుకు రూ.2,200 కోట్లు వెనకేసుకుంటున్నారని,కాబట్టి ఆర్థిక భారాన్ని సంపన్నులపై వేయాలని సీపీఐ డిమాండ్ చేస్తున్నదని వారు అన్నారు.అదే విధంగా సీపీఐ 3వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 19-22 వరకు మేడ్చల్ జిల్లాలో నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సమితి నిర్ణయించిందని, మొదటి రోజు భారీ ప్రదర్శన,ర్యాలీ తో ప్రారంభమై,మిగతా మూడు రోజులు ప్రతినిధులు సభ ఉంటుందన్నారు.ఈ మహాసభలకు రాష్ట్రం నలుమూలల నుండి వేల సంఖ్యలో సీపీఐ శ్రేణులు హాజరవుతారన్నా.మేడ్చల్ జిల్లా సీపీఐ 4వ మహాసభ ఈ నెల 25వ తేదీన మేడిపల్లి మండలంలో జరుగుతుందని ప్రకటించారు.ఈ సమావేశంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ.సాయిలు గౌడ్,సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శులు జీ.దామోదర్ రెడ్డి,ఈ.ఉమా మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, దశరథ్,హరనాథ్ రావు,రచ్చ కిషన్,కె.ధర్మేంద్ర,వెంకట్ రెడ్డి,జిల్లా సమితి సభ్యులు రామ్ నారాయణ,సత్య ప్రసాద్,నారా నర్సింహా, కల్లూరు జయచంద్ర,శ్రీనివాస్,సహదేవ్,సల్మాన్ బేగ్, యాదగిరి,ప్రమీల,మాధవి,లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రులకు బొకే ఇచ్చి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ,అధికారులు

మిర్యాలగూడ మే 4:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల పని తీరు సమీక్ష సమావేశానికి ఆదివారం మధ్యాహ్నం మిర్యాలగూడ చేరుకున్న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు హెలికాప్టర్ లో రాగా నార్కట్ పల్లి- అద్దంకి బై పాస్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన హేలీ ప్యాడ్ వద్ద ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎస్పీ కె.రాజశేఖరరాజు వేర్వేరుగా బోకేలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రుల వెంట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లున్నారు.



## ఐకేపీ సెంటర్ ను సందర్శించిన వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 04

చౌటుప్పల్ మండలం మల్కాపూరం, నాగారం, అల్లాపురం, ఏనుగంటి తండా,గ్రామలలో ఐకేపీ సెంటర్ లో వడ్లు పరిశీలిస్తున్న వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య తనంతరం రైతుల తో మాట్లాడారు రెండు మూడు రోజులు వర్ష సూచన ఉన్నందు వలన రైతులు జాగ్రత్తగా ఉండాలని అలాగే కాంట లలో ఎలాంటి లోపాలు లేకుండా రైతులను మోసం చేయవద్దని అన్నారు. రైతులకు సూచనలు ఒకటి తుకాలు 41 కేజీ లు పెట్టాలి తూకం చెయ్యగానే వెంటనే లోడింగ్ చెయ్యాలి.రెండు మూడు మ్యాచుర్ 16నుండి 17 వరకు రావాలి నాలుగు రైతులు కొనుగోలు చేసే మహిళలకు కృష్ణ సంఘానికి సహకరించాలీఐదు రోజులు లో వర్షం వచ్చే సూచనలు వున్నాయి. కాబట్టి రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలి ఆరు ఎ ధాన్యానికైనా 2320 ప్రభుత్వం సహకరిస్తుంది. ఏడు రైతులు మధ్య తరగతి దలారులకు అమ్మకూడదు.అని రైతులకు అధికారుల కు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య సూచించారు.ఈ కార్యక్రమం లో వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్, లు ఎండీ గౌస్ ఖాన్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ వెంకట్,గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు, చందు, తదితరులు పాల్గొన్నారు..



## నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ఘన సన్మానం

సంస్థాన్ నారాయణపూర్ మే 4 :( వార్త మిర్రర్ )తెలుగు సంస్కృతి సాహితి ఆధ్వర్యంలో హైదరాబాదు చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభలో నిర్వహించినటువంటి సంస్కృతిక కార్యక్రమంలో నరేష్ డాన్స్ అకాడమీ నుంచి సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందినటువంటి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు నృత్య ప్రదర్శన చాలా చక్కగా చేయగా అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నృత్య ప్రదర్శనలో విద్యార్థులుభోగ వైష్ణవి, సిలువేరు తపస్య, అలిసేరు ఉజ్వల, పొట్ట ప్రేమ్ భార్గవ్, గొల్లూరి శివ సాయి పాల్గొన్నారు.



## రాయికల్ ప్రగతి పాఠశాలలో వైభవంగా నవచండీయాగం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 4జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్న నవచండీయాగం ఆదివారం ముగింపు వేళ అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ మహాయాగంలో బ్రహ్మశ్రీ జ్యోతిష్య జ్ఞాన రత్న రమేష్ శర్మ నేతృత్వంలో వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో యాగాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగసమాగమాన్ని ఆధ్యాత్మికంగా ఆస్వాదించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హెూమాలు, యాగఫల హస్తదానం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సమర్పించిన పుష్పాలు, నైవేద్యాలతో దేవతామూర్తి దర్శనం భక్తులను భక్తిరసంలో మునిగిపోయేలా చేసింది. కార్యక్రమంలో భాగంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనడం విశేషం. నవచండీయాగం ముగింపు సందర్భంగా బ్రహ్మశ్రీ రమేష్ శర్మ మాట్లాడుతూ, ఇలాంటి యాగాలు సమాజానికి శాంతిని, సాంస్కృతిక విలువలను ప్రసారం చేస్తాయి అని పేర్కొన్నారు. ఈ యాగంలో ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, అధ్యాపకులు, భక్తులు పాల్గొన్నారు.




## ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ రాఘవులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 4జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో చక్కటి ప్రతిభ కనబరిచారు 544 మార్కులు సాధించిన ఏముండ్ల శైలజ 543 మార్కులు సాధించిన కండ్లపల్లి రక్షిత 539 మార్కులు సాధించిన పెద్ది మహితలను ఎంఈఓ రాఘవులు అభినందించారు. 19 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు రావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు వీరికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సహకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు రావడం పట్ల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పొన్నం రమేష్, మండ లోజు రవీందర్, చిప్ప మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ, గంగాధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బొబ్బ అశోక్ జన్మదిన వేడుకలు..

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ కి చెందిన బొబ్బ అశోక్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన యలమంచి ఉదయ్ కిరణ్. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్, శరత్, వినోద్, వంశీ, ప్రవీణ్, నాగ్ సాయి, కమలాకర్, వినోద్, అభిరామ్, సాయి, అశోక్, యువకులు ఉత్సాహంగా తదితరులు పాల్గొన్నారు.